హైదరాబాద్ వార్త



# సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో కలవరం

**-మోసకారి మాటలు..జీవితాలతో ఆటలు**
**-ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు కుచ్చుటోపి**
**-లక్షల ప్యాకేజీలతోవల.. కొద్దిరోజులకు బోర్డు తిప్పేస్తున్న సంస్థలు**



మాదాపూర్‌లో ఒక నకిలీ సాఫ్ట్‌వేర్ సంస్థ ..

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:** గతంలో సైబర్ నేరాలు అనగానే గుర్తుకొచ్చే పేరు నైజీరియన్లు...సైబర్ నేరాలు చేయడంలో వారిని మించినోళ్లు లేరు. అలాంటిది ఇప్పుడు మనదేశంలో రోజుకో కొత్తరకం నేరగాళ్లు పుట్టుకొస్తున్నారు. వీరు చేస్తున్న మాయ..మోసం చూస్తే మనవాళ్ల మోసాలముందు నైజీరియన్లు బలాదూర్ అనిపించక మానదు. అలా కొత్త కొత్త మోసాలతో కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళ్లు నగరంలో ఎంతో మంది అమాయకులు, నిరుద్యోగులు ఈమోసగాళ్ల భారిన పడి లక్షల రూపాయలు పోగొట్టుకొని చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో మరో ఐటీ కంపెనీ బోర్డు తిప్పేసి.. 400 మందిని నిలువునా ముంచేసింది. ఐటీ హబ్‌గా గుర్తింపు పొందిన మాదాపూర్‌లో ఇన్ఫోటెక్ పేరుతో నకిలీ ఐటీ కంపెనీ ఏర్పాటుచేసి.. నిరుద్యోగుల నుంచి భారీగా వసూలు చేసింది. శిక్షణ, ఆపై ఉద్యోగం అంటూ ఆశ చూపి కోట్లాది రూపాయలు దండుకుని రాత్రికి రాత్రి తట్టాబుట్టా సర్దేసింది. ఆ కంపెనీ డైరెక్టర్‌గా వ్యవహరించిన స్వామినాయుడు, అతడి కుటుంబం కనిపించకుండా పోయింది. గత కొన్ని నెలలుగా మాదాపూర్‌లోని ఓబిల్డింగ్‌లో ఇన్ఫోటెక్ కంపెనీ పేరుతో స్వామినాయుడు ఆఫీసు ప్రారంభించి.. కార్యకలాపాలు మొదలు పెట్టాడు రోజూ మాదిరిగా బుధవారం ఉదయం తరగతులకు వచ్చిన విద్యార్థులు షాక్ తిన్నారు. కంపెనీ బోర్డు తిప్పేసి, తలుపులకు తాళాలు వేసి ఉండటంతో భిత్తరపోయారు. డైరెక్టర్ సహా మిగతావారి ఫోన్లు స్విచ్ఛాఫ్ కాగా... వాట్సాప్ గ్రూపులు కూడా డిలీట్ చేశారు. స్వామి నాయుడు, అతడి భార్య, ఇంకొందరు వ్యక్తులు ఆచూకీ లేకుండా పోయారు. ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ ఆఫీసుకు చేరుకున్న బాధితులు తలుపులు తట్టినా ఎవరూ స్పందించలేదు. అద్దె కూడా చెల్లించలేదు.. ఎవరో వచ్చి లాక్ వేశారు అని భవనం యజమాని చెప్పడంతో అసలు విషయం బయటపడింది. దీంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు.. సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఏడాది మే నెలలోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. గచ్చిబౌలిలో ప్యూరోపాల్ క్రియేషన్ అండ్ ఐటీ సోలుషన్స్ అనే కంపెనీ నిరుద్యోగులను మోసం చేసింది. ఐటీ ఉద్యోగాల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ. 3 లక్షల చొప్పున దాదాపు 200 మంది నుంచి వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీనికి ముందు మాదాపూర్‌లో ప్రొటెక్ హై పేరుతో ఏర్పాటైన కంపెనీ రూ. 1.5 నుంచి 2 లక్షల వరకు డబ్బులు కట్టించుకుని ఉద్యోగంలో చేర్చుకుంది. వారితో 9 నెలల పాటు పని చేయించుకుని కేవలం 3 నెలల మాత్రమే జీతాలు చెల్లించి, ప్రాజెక్ట్‌లు రావడం లేదని చెప్పి ప్లేటు ఫిరాయించింది.

# బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికను పకడ్బందీగా నిర్వహించాలి

**-అధికారులకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశం**


ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఎన్నిక నిర్వహించే ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:** డిసెంబర్ 7న జరిగే మహేష్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఎన్నికను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. బుధవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోని సరోజినీ దేవి వనిత విద్యాలయం, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ విభాగంలోని పలు గదులను డిసిపి శిల్పవల్లి, జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి లతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 7న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్లాక్‌ల వారీగా భారీకేటింగ్ చేపట్టాలని, అన్ని కేంద్రాల వద్ద త్రాగునీరు, నిరంతర విద్యుత్ ఉండేలా చూడాలని అలాగే సెల్ ఫోన్స్, పెన్నులు ఇతర వస్తువులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాన్ని దూరంగా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే కమలా నెహ్రూ పాలిటెక్నిక్ విభాగంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పక్కనే ఉండేటట్లు ఏర్పాట్లు ఉండాలని ఆమె సూచించారు. పోలింగ్ రోజున ఇన్ అవుట్ ఎంట్రన్స్ గేట్లు మాత్రమే ఉపయోగించాలని మిగిలినవి మూసివేయాలని సూచించారు. అలాగే సీనియర్ సిటిజెన్లకు ఎన్నికల రోజున ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఒ, ఎపిఒలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సత్వరమే చేపట్టాలని ఆమె సూచించారు. తదుపరి రెండు భవనాలలో గదులను, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారావు, డిసిఒ ప్రసన్న, ఏసీపీ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ నయీముద్దీన్ సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను మార్చుకోవాలి

**-నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**
**-రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలి**
**-ఇందిరాపార్కు వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక నిరసన గర్జన**


ధర్నాలో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘాల నేతలు

**ధర్నాచౌక్, నవంబర్ 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని, తక్షణమే కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వివిధ కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కార్మిక నిరసన గర్జన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియూసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.డి.యూసఫ్, ఎస్.బాల్‌రాజ్, రాజేందర్, ఐఎన్‌టియూసీ ఆదిల్ షరీఫ్, జనక్‌ప్రసాద్, సిఐటియూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, జే.కుమారస్వామి, టియూసీఐ ప్రవీణ్, ఐఎఫ్‌టియూ అరుణ, విజయ్, బీఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు యాదవ్, మారన్న, ఏఐఏడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఎస్‌కేఎం ఎం.భిక్షపతి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా లేబర్ కోడ్‌లను నిరసిస్తూ జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో సమ్మెలు, నిరసనలు చేసినా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ జారీ చేయటం అన్యాయమన్నారు. విదేశీ, స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులను కాలరాయటం దూర్మార్గమని విమర్శించారు.

పనిదినాన్ని 8 నుంచి 12 గంటలకు పెంచటం, యజమానులకు అధికారాన్ని కట్టబెటడం, కార్మిక శాఖ అధికారాల ను రద్దు చేయటం వంటివన్నీ పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసమేనని, ఇటువంటి ప్రమా దకరమైన లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు అంజాద్, బీహెచ్ఈఎల్ రెహమన్, బిడిఎల్ పి. మురళి, రైల్వే ఉమానాగేంద్రమణి, సీఐటియూ రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, ఎం.వెంకటేష్, ఉపాధ్యక్షులు జే.చంద్రశేఖర్, సిఐటియూ నగర అధ్యక్షులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్‌లతో ఎన్నికలు జరపాలి

**-రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు నిర్వహించిన బిసి నేతలు**



అంబేద్కర్ విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహిస్తున్న బిసి నేతలు బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, విశారదన్ మహారాజ్, నారాయణగౌడ్ తదితరులు

**సైఫాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** జివో నెంబరు 46ను తక్షణమే రద్దు చేసి సర్పంచ్‌ల ఎన్నికలను వాయిదా వేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లను స్థానికి సంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది బిసిలు బుధవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. 42 శాతం రిజర్వేషన్‌ల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమం వల్ల ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం కలిగింది. ఈ సందర్బంగా రిజర్వేషన్‌ల సాధన సమితి అధ్యక్షుడు, బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, ఎస్సీ, ఎస్టీ, బిసి జాక్ కన్వీనర్ డా.విశారదన్ మహారాజ్, ఫ్రంట్ నేతలు ఎలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, అంబాల నారాయణగౌడ్ తదితరులు మాట్లాడుతూ ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీలను, కామారెడ్డిలో బిసిలకు ఇచ్చిన డిక్లరేషన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేయకుండా బిసిలను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని నరేంద్రమోదీతో పార్లమెంట్‌లో బిసి బిల్లును పెట్టించి అమోదింపజేయించాలని డిమాండ్ చేశారు. బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని సిఎం బిసిలను కల్పించకుండా జివో నెంబరు 46ను విడుదల చేసి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా జివో నెంబరు 46ను రద్దు చేసి, ఎన్నికలు వాయిదా వేసి 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రిజర్వేషన్‌లు సాధించేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని, ఇది అంతం కాదని, కేవలం అరంభమైనని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో బిసి నేతలు సింగం నాగేశ్వర్, శ్రావణి, మమతాగౌడ్, వేణు, రాఘవేంద్రముదిరాజ్, పొన్నం దేవరాజ్, గడ్డమీది విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖలో బదిలీలలు'

**-కొంతమందికి పదోన్నతులు**
**-మరి కొందరికి స్థానచలనం**
**-బదిలీల్లో అక్రమాలు జరిగాయంటూ గుసగుసలు**




**హైదరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:** టీజీఎస్పీడీసీఎల్లో విద్యుత్ అధికారులకు భారీగా పదోన్నతులుకల్పించారు. చాలా కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఇంజనీర్లకు, అకౌంట్స్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఎఈ నుంచి ఏడిఈగా 41మంది, ఎడిఈ నుంచి డిఈగా 26మంది, ఎస్ఈ నుంచి సిఈగా 4గురు, డిఈ నుంచి ఎస్ఈగా మరో 6గురురికి ఇంచార్జ్‌లుగా పదోన్నతులు కల్పించారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ పాత తేదీలపై పదోన్నతులు పొందిన వారికి వ్యక్తిగతంగా ఉత్తర్వులు అందించారు. ఏఈ నుంచి ఏడీఈ, ఏడీఈ నుంచి డీఈ. డీఈ నుంచి ఎస్ఈ. ఎస్ఈ నుంచి సీఈల వరకు, అకౌంట్స్ విభాగంలో జేఏవో,ఏవోలకు సైతం పదోన్నతులు కల్పించారు. అయితే పదోన్నతులను అడ్డం పెట్టుకుని యాజమాన్యంలోని కొందరు అక్రమ బదిలీలకు తెరలేపారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పదోన్నతులు కల్పించిన వారికి ఖాళీగా ఉన్న పోస్టులు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫోకల్ పోస్టులు ఇవ్వడంలో టీజీఎస్పీడీసీఎల్ హెచ్ఆర్ విభాగం భారీగా అక్రమాలకు పాల్పడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఉద్యోగుల్లో చర్చ..**

టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం బదిలీలు చేయడం విద్యుత్ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. బదిలీ చేయాలనుకుంటే ఒకేచోట మూడు సంవత్సరాలు దాటిన వారికి స్థానచలనం చేసినా ...అవకాశం కల్పించినా న్యాయంగా ఉండేదని, కానీ ఒకటి రెండు సంవత్సరాల లోపల ఉన్న వారినే కాకుండా గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న వారికి మరోసారి కీలకపోస్టులు అప్పజెప్పడం ఏంటని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిసారి బదిలీల సమయంలో హెచ్ఆర్ విభాగంలోని ఓఉన్నతాధికారి మంత్రి పేరు చెప్పుకుని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి గతంలో బదిలీ అయిన వారిని క్యాడర్ వారీగా ఒకే జాబితాలో ఇచ్చేవారు. కానీ బదిలీల్లో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వస్తాయని గత ఏడాదిన్నర కాలంగా వ్యక్తిగతంగా ఉత్తర్వులు వస్తూ వస్తున్నారు. అలాగే కోడ్ సమయంలో బదిలీలపై నిషేధం ఉన్నప్పటికి విద్యుత్‌శాఖలో పదోన్నతుల సాకుతో బదిలీలు చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పదోన్నతులను కేవలం అధికారుల వరకే పరిమితం చేశారని, ఒ అండ్ ఎం స్టాఫ్‌ను పరిగణనలోకి తీసుకోక పోవడం బాధాకరమని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పని చేసేది తామే అయినప్పటికీ సదరు క్యాడర్‌కు పదోన్నతులు కల్పించక పోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గతంలో పదోన్నతులను అన్ని క్యాడర్లలో ఇచ్చే వారని, ప్రస్తుతం పదోన్నతులను అధికారుల వరకే పరిమితం చేసి క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వారికి ఇవ్వకపోవడం వెనక అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నాయి.

# నగరంలోని చెరువులను సందర్శించిన కర్ణాటక బృందం



బతుకమ్మకుంటను పరిశీలిస్తున్న కర్నాటక ప్రతినిధులు

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:** ఆక్రమణలు తొలగించి చెరువులను పునరుద్ధరించడం గొప్ప పరిణామం అని కర్ణాటక బృందం హైడ్రాను కొనియాడింది. చెరువుల పునరుద్ధరణ పనులు ఎలా జరుగుతున్నాయని కర్ణాటకలోని బెంగళూరును సందర్శించిన హైడ్రా.. నెలల్లోనే మెరుగైన పనితీరుతో హైదరాబాద్‌లో ఫలితాలు సాధించిందని అభినందించారు. బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుతో పాటు నగరంలో మొదటివిడతగా హైడ్రా పునరుద్ధరించిన పలు చెరువులను కర్ణాటకలోని వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించింది. అనంతరం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ రంగనాథ్‌ని కలిసి చెరువుల పునరుద్ధరణలో ఎదురైన సవాళ్లను.. వాటిని అధిగమించిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కర్నాటక ప్రతినిధులు మాట్లాడుతూ ఆక్రమణలకు గురై.. నాడు ముళ్ల పొదలతో ఉన్న చిత్రాలను, వీడియోను చూశాం.. నేడు అక్కడ నయనమనోహర దృశ్యం కనిపించింది. ఆక్రమణలు తొలగించి ఏకంగా చెరువును సృష్టించిన తీరు.. అద్భుతం అనిపించింది. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసినా.. వరద ముంచెత్తలేదని స్థానికులు చెప్పిన విషయాన్ని కమిషనర్‌కు తెలిపారు. ఇదే పరిస్థితి మిగతా చెరువుల చెంత ఉందని కొనియాడారు. ఈకార్యక్రమంలో బెంగళూరు నగర మాజీ మేయర్, చెరువులను పునరుద్ధరణలో భాగస్వామ్యం అయిన అధికారులు, కాంట్రా క్టర్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సాంకేతిక బృందం సభ్యులు సందర్శనలో ఉన్నారు.

## పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా



పార్కు స్థలం వద్ద కాలనీ వాసులు

**అల్వాల్, నవంబరు 26 ప్రభాతవార్త:** అల్వాల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని గంగా ఎవెన్యూ స్థలాన్ని హైడ్రా తమ ఆధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ వేయడం జరిగింది. ఇటీవల కాలనీ వాసులు హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను కలిసి కాలనీకి చెందిన ఓపెన్ స్పేస్ 2400 గజా లు స్థలం ఉన్నట్లు వివరించారు. రియల్ వ్యాపారులు స్థలం కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తక్షణం స్పందించిన ఆయన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని అదేశించారు. పార్కు స్థలాన్ని రక్షించిన హైడ్రా విభాగానికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ పార్కు స్థలం విలువ సుమారు 10 కోట్లు ఉండడం విశేషం.

## ఆకట్టుకున్న కళ్యాణ శ్రీనివాసం నృత్యరూపకం



**రవీంద్రభారతి, నవంబరు 26 ప్రభాతవార్త :** తెలుగుజాతి ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వరుడిగా మహావిష్ణువు అవతరించి మానవజన్మలో ఉన్న కష్టనష్టాలు, బాధలను అనుభవించి పద్మా వతిగా అవతరించిన లక్ష్మీదేవిని పరిణయమాడడమే కళ్యాణ శ్రీనివాసం నృత్యరూపక కథాంశంగా కళ్లకుకట్టింది. ప్రఖ్యాత స్వర గీత రచయిత బాలాంత్రపు రజనీకాంరావు రచన, కె.సూర్య ప్రకాశరావు సంగీతం, గతంలో పద్మశ్రీ శోభానాయుడు నృత్యరూప కల్పనలో రూపొందిన కళ్యాణ శ్రీనివాసం ప్రఖ్యాత నాట్యగురువు పద్మశ్రీ శోభానాయుడు కుమార్తె, శిష్యురాలు సాయి శివరంజనినాయుడు తన శిష్యబృందంతో కలిసి అద్భుతంగా ప్రదర్శించి విచ్చేసిన అశేషప్రేక్షకులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ శ్రీనివాస కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ 45వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం రాత్రి ప్రముఖ నాట్యగురువు కె.సాయి శివరంజని నాయుడు శ్రీ వేంకటేశ్వరునిగా తొలిప్రదర్శన కావించగా, పద్మావతిగా సాగరికతో పాటు మరో 32మంది ఇతరత్రా పాత్రలో అద్భుతంగా ఒదిగి నర్తించి ఆహుతులను తన్మయుల్ని చేశారు. రంగపూజలో శివరంజని శిష్యబృందం కూచిపూడి రీతిలో జతిస్వరం ప్రదర్శించి ఎంతగానో ఆకట్టుకున్నారు. ప్రదర్శనలకు నట్టువాంగం మహంకాళి మోహన్; గాత్రం ఎం.కృష్ణమోహన్, ఎ,కర్ణరావు, నిత్యసంతోషిని; మృదంగం పి.రామచంద్రశర్మ, తబల జయకుమార్ ఆచార్య, వేణువు వి.నాగరాజు, వయోలిన్ జి.అశోక్, వీణ మాధురి శ్రీనివాస్‌లతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనలను మరింత రక్తికట్టించారు.

## చికిత్స పొందుతూ గోమతి ఎలక్ట్రానిక్స్ యజయాని శివ కుమార్ మృతి


శివ కుమార్ బన్సల్ (పాత చిత్రం)

**చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :** పాతబస్తీ లాల్ దర్వాజ చౌరస్తాలో ఈ నెల 24వ తేదీన గోమతి ఎలక్ట్రానిక్‌షో రూమ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రగాయల పాలైన షో రూమ్ యజమాని శివకుమార్ బన్సల్ (48) కంచన్‌బాగ్ డిఆర్‌డిలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స మృతి చెందారు.అత్తాపూర్ ప్రాం తానికి చెందిన శివకుమార్ బన్సల్ లాల్‌దర్వాజ చౌరాస్తాలో గోమతి ఎలక్ట్రానిక్ షోరూమ్‌ను నిర్వహిస్తున్నారు.కాగా సోమవారం రాత్రి షోరూమ్‌లో అగ్ని ప్రమాదం జరగటంతో షో రూమ్ యజమాని శివ కుమార్ బన్సల్ యానబై శాతం కాలి పోయి తీవ్ర గాయాలు అ య్యాయి.పాతబస్తీ కంచన్‌బాగ్ డిఆర్‌డిఎల్‌లోని ఆపోలో ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మంగళవారం రాత్రి మృతి శివ కుమార్ బన్సల్ మృతి చెందారు.శివ కుమార్ అంత్యక్రియలు బుధవారం పురా నాపూల్ శ్మశాన వాటికలో జరిగాయి.పెద్ద ఎత్తున నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వ్యాపారులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.చని పోయిన శివ కుమార్‌కు భార్య,ఇద్దరు కొడుకులు కలరు. కాగా అగ్ని ప్రమాదంలో మృతి చెందిన తెలియని వ్యక్తిని హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కిల్వత్ ప్రాంతా నికి చెందిన మీర్ సజ్జాద్‌అలీగా గుర్తించామని హుస్సే నీఆలం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. మృతి చెందిన సజ్జాద్ అలీకి భార్య,కొడుకు,కుమార్తెలు కలరు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

**ఫిలింనగర్, నవంబర్ 26, ప్రభాతవార్త:** ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసి యువతిపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఫిలింనగర్ పోలీసుల కథనం ప్రకారం... ఫిలింనగర్ ప్రాంతానికి చెందిన సూరపల్లి రాజేష్ (23) వాటర్ క్యాన్స్ సప్లై చేస్తాడు. అదే ప్రాంతంలో నివసించే ఒక యువతి(19)తో రెండేళ్ల క్రితం పరిచయం పెంచుకొన్నాడు. అది కాస్త ప్రేమగా దారి తీసింది. ఈ క్రమంలోనే రాజేష్ రెండేళ్ల క్రితం యువతి మైనర్‌గా ఉన్న సమయంలో గదిలోకి తీసుకెళ్లి పలుమార్లు లైంగిక దాడికి పాడ్పడ్డాడు. బాలిక గర్భం దాల్చడంతో ఆమెకు గర్భవిచ్ఛిత్తి చేయించాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానంటూ బాలికను నమ్మించి పలుమార్లు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇటీవల యువతి పెళ్లి విషయం ప్రస్తావించగా రాజేష్ ముఖం చాటేశాడు. ఈ మేరకు యు వతి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రాజేష్‌పై పోక్సోతో పాటు పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


ఫిలింనగర్‌లోని మహనీయుల కూడలిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు,తదితరులు


ఇందిరానగర్‌లో అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు


కవాడిగూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు


అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ఆ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ తదితరులు



డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్యులు మాడభూషి శ్రీధర్.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పబ్బతి శ్రీకృష్ణ


భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్‌గూడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

## లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**భారతీయ జీవిత భీమా సంస్థ జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య**


ఎల్‌ఐసీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

**ముషీరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** త్యాగాలు చేసి, సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్‌ల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని భారతీయ జీవిత భీమా సంస్థ జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య డిమాండ్ చేశారు. బుధవారం కవాడిగూడలోని ఎల్‌ఐసీ డివిజన్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ కేంద్ర తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఎవరికీ దొరకదని, నైపుణ్యం కలిగిన నిరుద్యోగులను పేపర్ న్యాప్‌కిన్ మాదిరిగా పరిమిత కాలానికి ఉపయోగించుకొని, వదిలేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుణశేఖర్, డి.ఎస్.రఘు, కార్యవర్గ సభ్యులు నవీన్‌బాబు, జావిద్, ప్రవీణ్ మరియు సిటీ బ్రాంచ్ 8 ఉద్యోగులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయం పునః ప్రారంభం


దుర్గామాత ఆలయ పున: ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు

**ముషీరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**
అంబర్‌పేట్ నియోజకవర్గం, నల్లకుంటలోని టిఆర్‌టిఐ కాలనీలో దుర్గా మాత ఆలయం పున: ప్రారంభమయింది. బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు విగ్రహ పునర్ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుమల వెంకటస్వామి రచించిన చమక్కులుతళుక్కులు గ్రంథావిష్కరణ

**చిక్కడపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త :** మానస ఆర్ట్ థియేటర్స్ ,త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత తిరుమల వెంకటస్వామి(టివి స్వామి) రచించిన .. చమక్కులుతళుక్కులు" గ్రంథావిష్కరణఅంకితోత్సవ సభ గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయనసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదిక లో జరుగుతుందని నిర్వహణ సంస్థ అధినేత, ప్రముఖ కవి ఉమ్మడిశింగు రాఘవ రావు (రఘుశ్రీ ) వివరించారు. ఆ రోజు ఆకాశవాణి విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ సి.ఎస్.రాంబాబు అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, విద్యావేత్త డాక్టర్ వై. రామకృష్ణారావు హాజరై ఆవిష్కరిస్తారని , సభలో గానసభ అధ్యక్షుడు కళా వి.ఎస్. జనార్దనమూర్తి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లలితవాణి, ఆధ్యాత్మిక గాయకుడూ కడియాల ప్రభాకర్, ప్రముఖ రచయిత, నటులు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, ప్రముఖ విశ్లేషకులు జయసూర్య, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్ర రావు, కన్వీనర్ కొక భవాని తదితరులు పాల్గొంటారన్నారు. కాగా ఈ కృతిని రఘుశ్రీకి అంకితమివ్వనున్నారు.

## ఆకట్టుకున్న సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు



జ్యేష్ట రచయిత, కవిరచయిత డా. అంబల్ల జనార్దన్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త :** రవింద్ర నాట్య మందిర్ గంటలకు మాహారాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమీ సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పరికిపండ్ల నరహరి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహ సంచాలకులు సచిన్ నింబాళ్ కర్ సారథ్యం వహించారు. ముంబయి నివాసి, జ్యేష్ట రచయిత, కవిరచయిత డా. అంబల్ల జనార్దన్‌తో సహా పదకొండు మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొని కార్యక్రానికి వన్నె తెచ్చారు. సతీశ్ కోరాడ అన్నమయ్య, తదితరుల పాటలతో ప్రేక్షకులను అలరించారు. పి. నరహరి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం తెలుగు సాహిత్య అకాడెమీ నెలకొల్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. సాహితీ కార్యక్రమాల్లో మహిళలను, బాలబాలికలను కూడా చేర్చాలని సూచించారు. గురు రమేశ్ కోళి బృందం ప్రదర్శించిన తెలుగు, మరాఠీ నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంగెవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, కంటె అశోక్ సాంస్కృతిక కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఉన్నారు. ముంబయి తెలుగు సంస్థల సమాఖ్య అధ్యక్షులు గంజి జగన్ బాబు మొత్తం కార్యక్రమం పర్యవేక్షి ంచించారు. హరీష్ వందన సమర్పణతో సభముగిసింది.

## గాంధీనగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు


గాంధీనగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తదితరులు

**చిక్కడపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త :**
గాంధీనగర్ డివిజన్ లో రోడ్ల అభివృధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ అన్నారు. బుధవారం డివిజన్ లోని డివిజన్ లోని టెలిఫోన్ ఎక్చేంజి ప్రక్కన వీధిలో గుంతలు పడి పాదచారులకు ఇబ్బందికరంగా మారిన రోడ్డుకు నూతనంగా మొదలుపెట్టిన పనులను జిహెచ్ ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్‌తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అందిన ఫిర్యాదు మేరకు విడి సిసి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు జరిపిస్తున్నమని అన్నారు. డివిజన్ లో మరికొన్ని చోట్ల కూడా పనులు శరవేగంగా జరుతున్నాయని, త్వరలో ఎక్కడ గుంతలు లేని రోడ్లతో గాంధీనగర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్,శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు,ఆనంద్ రావు, సాయి కుమార్,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే గ్రామ పంచాయతీ ఎన్నికలను రద్దు చేయాలి


బషీర్‌బాగ్‌లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న బిసి నాయకులు

**సైఫాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, జివొ నెంబరు 46ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక మంది బిసి సంక్షేమ సంఘం నాయకులు బుధవారం బషీర్‌బాగ్ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్త శుద్ధి ఉంటే తక్షణమే గ్రామ పంచాయతీ ఎన్నికలను రద్దు చేసి, 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. రెండేళ్ళుగా బిసిలను మోసం చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి బిసిలంతా ఒక్కటై తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. కోర్టు తీర్పు రాక ముందే ఎన్నికలకు నోటిఫికేషన్‌ను ఎందుకు జారీ చేయించారని నిశితంగా విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్‌లు సాధించేంతవరకు తగ్గేది లేదని, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను సిఎం అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని, బిసిలను రాజకీయంగా, రాజ్యాధికారాని దూరంగా అణగదొక్కేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌ల సాధన కోసం త్వరలో వేలాది మంది బిసిలతో త్వరలో చలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు మల్లేష్ యాదవ్, సి.రాజేందర్‌ముదిరాజ్, అనంతయ్య, జిల్లపల్లి అంజి, రాజ్‌కుమార్, లతాసింగ్, రామ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థ పటిష్టంతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది


న్యాయశ్రీ అవార్డు గ్రహీతలతో జస్టిస్ గౌస్ మీరామొహినుద్దీన్, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ, పాండు తదితర అతిథులు

**నాంపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరికీ సమానహక్కులు ఉంటాయని, పేద ధనిక, లింగవివక్ష, ప్రాంతీయ మతాలకు అతీతంగా ప్రతీఒక్కరికి ఒకేన్యాయం వర్తిస్తుందని, న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే ప్రజాస్వామ్యం ఫరిడవిలుతుందని వక్తలు అన్నారు. మెగాసిటీ నవకళావేదిక, ఆర్ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన న్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ మీరా మొహినుద్దీన్ విశిష్ట అతిథులు డి.ఎల్.పాండు, డా. టి.ఆనందమూర్తి, సిహెచ్.రఘురామారావు, ఆర్.భాస్కరనేత, ఎర్ర లచ్చన్న, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, సాయికుమార్ తదితరులతో కలిసి సమాజంలో ప్రజలకు న్యాయం చేయడానికి విశేషంగా పాటుపడుతున్న సుమారు 30మంది న్యాయవాదులను ఘనంగా సత్కరించి న్యాయశ్రీ అవార్డులను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపి మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ పెరిగిపోతున్నా నేటికీ న్యాయం, చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపట్ల చాలామందికి అవగాహన లేదని, వీటిపట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అందరికీ సరైన న్యాయం అందేలా న్యాయవాదులు కృషిచేయాలని వక్తలు అన్నారు. చివరిగా న్యాయశ్రీ అవార్డు గ్రహీతలు తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు.

## చట్టం ఎవరికీ చుట్టం కారాదనే సందేశాత్మకం నాటకం రావణయాత్ర


రావణుడు నాటకంలో ఒక దృశ్యం

**నాంపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త :** నేటి సమాజంలో మహిళలు, ఆడపిల్లలు, అభాగ్యురాళ్లపై జరుగుతున్న అత్యాచారాలు, మానభంగాలు వంటి ఎన్నో అకృత్యాలకు పాల్పడుతూ చట్టం నుండి తిప్పంచుకుని యదేచ్ఛగా తిరుగుతున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని, చట్టం ఎవ్వరికీ చుట్టంకాదు, అందరికీ సమానమేనన్న ప్రధాన సందేశంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాజు రచించిన రావణయాత్ర నాటకం అద్భుతంగా ప్రదర్శించబడి కళ్లుతెరిపించిందనడంలో సందేహం లేదు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, సహృదయ కల్చరల్ గ్రూప్ హైదరాబాద్ సంయుక్త నిర్వహణలో నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో రావణయాత్ర నాటకం ప్రదర్శింపబడింది. కథాంశంలోకి వెళితే వైకుంఠంలో ఉన్న జయవిజయులు నారద మహర్షి ద్వారా నేడు భూలోకంలో విద్య వైద్య సాంకేతిక రంగాలలో మానవుడు సాధించిన ఘనతను తెలుసుకుని నాడు శ్రీరామచంద్రుడు నడయాడిన భారతావనిని రావణ అంశంతో భూలోకయాత్రకు వస్తాడు. శివ అనే యువకుడి మేనకోడల్ని కొంతమంది యువకులు అత్యాచారంచేసి దారుణంగా చంపి చట్టానికి దొరకకుండా కోర్టులో సాక్ష్యాలను తారుమారుచేసి తప్పించుకుంటారు. ఈ అన్యాయాన్ని సహించలేని రావణుడు వారిని చంపడమేకాక యుగాలు మారుతున్నా స్త్రీలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉండడం, వారికి రక్షణగా ఉంటూ యుగాంతం వరకు భూలోకంలోనే ఉండడండి అనడంతో నాటకం ముగుస్తుంది. వినూత్న రచన దర్శకత్వంతో విశ్వవిద్యాలయ రంగస్థల కళలశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాజు తన అద్వితీయత పటిమనుచాటుకుని ప్రశంసలు అందుకున్నారు.

## సంక్షేమ కార్యక్రమాలతో కాలనీ అభివృద్ధి


కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు బాసుపల్లి నాగదీప్‌గౌడ్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం

**కుత్బుల్లాపూర్, నవంబరు 26 ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ సంక్షేమానికి నిరంతరం శ్రమించి అభివృద్దిలో సంక్షేమ సంఘ సభ్యుల సహాయ.సహకారాలతో ముందడుగు వేస్తానని నూతనంగా కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన బాసుపల్లి నాగదీప్‌గౌడ్ ప్రమాణంచేశారు. వెంకటేశ్వరనగర్ కాలనీలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి కాలనీ సంక్షేమసంఘ ప్రతినిధులు, కాలనీ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వెంకటేశ్వరనగర్ సంక్షేమ సంఘ ప్రధానకార్యదర్శిగా మనోహర్ ముదిరాజ్ గువ్వల, కోశాధికారిగా సేగురి జ్ఞానేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పటల రమణమూర్తి, సహాయ కార్యదర్శిగా వరద శ్రీనివాస్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆంజనేయ రెడ్డి మదిరెలను భారీ మెజార్టీతో గెలిపించిన కాలనీ ప్రజలు, ఓటర్లకు బాసుపల్లి నాగదీప్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు నాగదీప్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహయ, సహకారాలతో కాలనీ సంక్షేమానికి పాటుపడతామని హామీఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్ల మరమ్మత్తులు, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకుసాగుతామన్నారు. వర్షాకాలంలో ప్రధాన నాల పొంగిపొర్లుతూ ప్రజల్ని తీవ్ర ఇబ్బందికి గురిచేస్తుందని దీని పరిష్కారానికి ప్రత్యేకశ్రద్ధ వహిస్తానని హామీఇచ్చారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎర్రోళ్ల శ్రీనివాస్


పికెట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేత డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

**కంటోన్మెంట్,నవంబర్ 26 ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంతోనే అణగారిన వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఎస్సీ,ఎస్టీ కమీషన్ తొలి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్,రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ నేత ఏ.ఎల్ అనంద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎర్రోళ్ల పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, శత్రు,శేఖర్, రొట్టెల సునీల్,రోషన్,రాఖేశ్,మనీషా పాల్గొన్నారు.

**డి.బి.దేవేందర్‌ను పరామర్శించిన ఎర్రోళ్ల**

బోయిన్‌పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ కుమారుడు శరత్ ఈ నెల 23న గుండె పోటుతో మృతి చెందగా బుధవారం ఎర్రోళ్ల శ్రీనివాస్ దేవుడు కుటుంబాన్ని పరామర్శించారు.

## పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**-శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్ ముదిరాజ్**


పోస్టర్ ఆవిష్కరిస్తున్న బండా ప్రకాశ్ ముదిరాజ్, కనకయ్య, యాదగిరి, నారాయణ, రాజు, ప్రభాకర్ తదితరులు

**హైదరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు అర్పించిన మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాని స్టేబుల్ కిష్టయ్య త్యాగాన్ని రాష్ట్రప్రభుత్వం గుర్తించి, ఆయన వర్ధంతి డిసెంబర్ 1న అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కిష్టయ్య 16వ వర్ధంతి కార్యక్రమాన్ని డిసెంబర్ 1న గన్‌పార్కు వద్ద ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తెలంగాణ ముదిరాజ్ మహాసభనేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రాము మండల, జిల్లా కేంద్రాల్లోని అన్ని పోలీస్ స్టేషన్లలో కిష్టయ్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని కిష్టయ్య జీవిత చరిత్రకు సాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులతో కలిసి కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో మహాసభ నేతలు కనకయ్య, యాదగిరి, పినారాయణ. నీలం రాజు, మగ్రి ప్రభాకర్, పెద్ది విజయ కుమార్. ప్రభాకర్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించాలి : హనుమంతరావు



**హైదరాబాద్ నవంబరు26,ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగం అమలు పరిచిన దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట్ శ్రీ రమణ చౌరస్తా లోగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హనుమంత రావు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ రాజ్యాంగం రాసిన అంబేద్కర్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయనను మర్చిపోవద్దని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్లో అమిత్ షా అంబేద్కర్ను అవహేళన చేస్తూ మాట్లాడారని అది సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా యాదవ సంఘం జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ మాజీ కార్పొరేటర్ పి నారాయణస్వామి డి పి సి సి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ పి రామ్మోహన్ గడ్డం శ్రీధర్ ఈ ప్రభాకర్ కోన్టట అనిల్ రావుల సుధాకర్ జాంగిర్ భాయ్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కే దయానంద్ కుంకుమ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## 51 రోజుల పాటు అయ్యప్ప స్వాములకు అన్నదానం


పడిపూజ చేసి అన్నదానం ప్రారంభించిన బాస్‌ప్రతినిధులు

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 26 ప్రభాతవార్త:** భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆద్వర్యంలో ప్రతి యేటామాదిరిగానే ఈయేడు కూడా మాల ధరించిన అయ్యప్ప స్వాములకు 51 రోజుల పాటు అన్నదానంచేయడం సంతోషదాయకమని అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవి అన్నారు.బుధవారం ఉస్మాన్‌గంజ్ బాస్‌కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడి పూజలు చేశారు.అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదానం, ఆల్పహార కార్యక్రమాన్ని బాస్ అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్,కార్యదర్శి భద్రేశ్వర్,విజయ బాస్కర్,కోశాధికారి సిఐ అనిల్ నాయర్,ఎస్ఐ లక్ష్మన్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రవి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మాల ధరించిన అయ్యప్పస్వాములకు 51 రోజుల పాటు అన్నదానం చేయడం పట్ల బాస్ ప్రతినిధులను అభినందించారు.తల్లిదండ్రులు కోల్పోయిన అనాథాలను అక్కున చేర్చుకుని వారికి విద్యావసతితో పాటు, గోశాలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.కార్యక్రమంలో అన్నదాన కమిటి ఇన్‌చార్జ్ ఎం.జగదీష్,వై.కృష్ణ, హరికృష్ణ,నర్సింగ్,కె.రాజు, విజయేందర్‌రెడ్డి,నరేష్‌పటేల్,ఎం.శ్రీనివాస్ స్వాములు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన రవీందర్ చారికి శుభాకాంక్షలు వెల్లువ


ఏడిఈ రవీందర్ చారిని సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

**అత్తాపూర్ నవంబరు 26 ప్రభాతవార్త :**
ఏడిఈగా పదోన్నతి పొందిన గగన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ ఏఈ రవీందర్ చారికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.గగన్‌పహాడ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌చారి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరుగా పదోన్నతి పొందిన సందర్భంగా బుధవారం గన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో పలువురు యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు,అనిల్, డివిజన్ కార్యదర్శి సిద్ధులు ,రాములు, సురేష్, రత్నాకర్,సుధీర్,తదితరులు పాల్గొన్నారు

## చిత్రపురి కాలనీ కోసం ప్రభాకర్‌రెడ్డి కృషి అమోఘం

**- అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్**


మణికొండలోని చిత్రపురి కాలనీ పితామహుడు ప్రభాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్.

**నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త :**
మణికొండలోని చిత్రపురి కాలనీ ఏర్పాటు కోసం డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషి అమోఘమని అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్రపురి కాలనీలో ప్రభాకర్‌రెడ్డి విగ్రహానికి మాజీ కౌన్సిలర్ హైమాంజలి, కాలనీ వాసులతో కలిసి అనిల్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు సొంత ఇళ్లను కట్టివ్వాలని దాసరి నారాయణరావ్‌తో కలిసి అప్పటి ముఖ్యమంత్రులు, మంత్రులను అనేకమార్లు కలిసి, మణికొండలో భూమిని సాధించి పెట్టారని తెలిపారు. నేడు చిత్రపురి కాలనీలో కళామ్మతల్లి బిడ్డలు సొంతగూటిలో ఉంటున్నారంటే అది ప్రభాకర్‌రెడ్డి పెట్టిన బిక్ష అని వివరించారు. పట్టువదులని విక్రమార్కుడిలా నాయకుల వెంట పడి, సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని ఈ భూమిని సాధించి మనకు అందించారని గుర్తు చేశారు. కళామ్మతల్లి బిడ్డల బాగు కోసం ఆయన చేసిన సేవలు కలకాలం నిలిచిపోతాయని అనిల్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు చిత్రపురి కాలనీ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య

**నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త :** కుటుంబ సమస్యల కారణంగా భర్తతో గొడవపడిన భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్‌నాంపూర్ గ్రామానికి చెందిన సంజీవ ప్రసాద్ భార్య డి.ప్రమీల(40) హౌస్‌కీపింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ నెల 24.వ,తేదీన భర్త సంజీవ్ ప్రసాద్‌తో కుటుంబ సమస్యల కారణంగా గొడవ పడింది. ఇరువురూ మాటామాట అనుకున్నారు. దీంతో మన స్థాపం చెందిన ప్రమీల రాత్రి 11:30.గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ప్రమీల భర్త సంజీవ్ ప్రసాద్, కూతురు రమ్యలు పరిసర ప్రాంతాలలో, బంధువుల వద్ద, పని చేస్తున్న ప్రాంతంలో వెతికినా ప్రయోజనం లేకపోయింది. దీంతో తన తల్లి అదృశ్యమైందని రమ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ శ్రీశైలం వివరించారు. ప్రమీల 5.1ఎత్తు ఉండి, తెల్లగా ఉంటుందని, తెలుగు-హిందీ రెండు భాషల్లో మాట్లాడుతుందని, ఆచూకి తెలిసిన వారు నార్సింగి పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరకు కిషన్‌బాగ్ ఓహెచ్, ఎన్ఎంగూడ ఓహెచ్,తేజస్వీనగర్,అర్షమహల్,షరీఫ్ నగర్,అల్లా మసీదు,ఎన్ఎంగూడ యుజిసి,హుడాకాలనీ,అసద్ బాబానగర్ ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

## గద్దర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన ఎమ్మెల్సీ కోదండరామ్

**అల్వాల్, నవంబరు 26 ప్రభాతవార్త:** అల్వాల్‌లోని బాలికలు ఉన్నత పాఠశాలలో గద్దర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలులో గెలుపొందిన విద్యార్థినిలకు ముఖ్య అతిధి ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్య కిరణ్ ఇతరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న బండి రమేష్



ప్రమాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 26, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నూతనంగా శాసనసభ్యుడిగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమం సచివాలయంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని బండి రమేష్ సూచించారు.

## ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ



ప్రత్యేక పూజలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ చైతన్య యూత్ అప్పారావు గురుస్వామి ఆధ్వర్యంలో స్వగృహంలో పవన్ గురుస్వామి కరకమలములచే 18వ మహా పడిపూజ మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి హాజరై స్వామి వారి ఆశీర్వచనాలను పొందారు. మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్నందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామిని అప్పారావు మిత్ర బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు స్వాములు సీతారాం స్వామి, శ్రీనివాస్ స్వామి, ఐలయ్య స్వామి, బి. నారాయణ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేటి తరానికి దీక్షా దివస్ ప్రాముఖ్యతను తెలియచేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

**దుండిగల్, నవంబర్ 26, ప్రభాతవార్త** నేటి తరానికి దీక్షా దివాస్ ప్రాముఖ్యతను తెలియచేయాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని తెలంగాణ భవన్‌లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతంపై జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌తో పాటుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## వజ్రేష్ యాదవ్‌ని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



వజ్రేష్ యాదవ్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నిజాంపేట్, నవంబర్ 26, ప్రభాతవార్త** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన తోటకూర వజ్రేష్ యాదవ్‌ని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, అవిజె జేమ్స్, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదె వినోద్, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, రషీద్ బేగ్, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, కరణ్, ప్రకాష్ రావు, శ్రీధర్ వర్మ, నారాయణ, నరేందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, రామచంగేర్, నాగేశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, పరశురామ్ గౌడ్, బాల్ రెడ్డి, ఇరుగు రాధ కృష్ణ, భారత్ గౌడ్, జలీల్ ఖాన్, సమీర్ ఖాన్, రాజు చారి, బత్తుల చిరంజీవి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, సోమన్న శ్రీధర్ రెడ్డి, పేరిక శివ, గణేష్, ఎండి జకీర్, ఎండి లయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ రాజశేఖర్ రెడ్డి, బైరి ప్రశాంత్ గౌడ్, ఎండి అంజాద్, కొలన్ జీవన్ రెడ్డి, చెన్నయ్య, రాంచందర్, హరియా నాయక్, రవీందర్, రంగయ్య, నాగేంద్ర, బుచ్చి రెడ్డి, సంపంగి వెంకటేష్, రాజి రెడ్డి, వాసు, ప్రశాంత్, వేణు, సోము, ఆదిరెడ్డి, రాహుల్, బాలాజీ గౌడ్, మధు, కళ్యాణ్, సతి, పరమేశ్ నాయక్, ఇందిరా, శ్రీదేవి, కరుణ, రెహానా బేగం, లలిత, లలిత, తులసి, అచ్చమ్మ, కౌసల్య, చంద్ర కళా, సలోమి, అనిత రెడ్డి, అనిత, సుజాత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, నవంబరు 26 ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను బుధవారం పాతబస్తీకి చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, సందీప్ గౌడ్, కుమార్, దల్లు శివతో పాటు పలువురు కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 35వ సబ్‌జూనియర్ రాష్ట్ర స్థాయి బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు



కబడ్డీకి ఎంపికైన క్రీడాకారులు

**నిజాంపేట్, నవంబర్ 26, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాసాని కబడ్డీ అకాడమీ, బాచుపల్లిలో సబ్ జూనియర్ రాష్ట్ర బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపిక పోటీల్లో క్రింద పేర్కొన్న వివిధ జిల్లాలకు చెందిన బాల బాలికలు ఎంపికవడం జరిగింది. మొత్తం 28 మంది 14 మంది బాలురు, 14 మంది బాలికలు చివరి జాబితాలో స్థానం దక్కించుకున్నారు. ఈ ఎంపిక పోటీలు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. ఎంపికయిన బాల బాలికల జట్లు నవంబర్ 27వ తేదీ నుండి 30వ తేదీ 2025 వరకు హర్యానాలో జరిగే సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్షిప్ పాల్గొంటాయి. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ఆధ్వర్యంలో ఎంపికైన జట్లకు స్పోర్ట్స్ కిట్లను ప్రదానం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, ప్రముఖ భారత కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, సెలక్షన్ కమిటీ మెంబర్స్ కురుమూర్తి, ప్రశాంత్, సుధాకర్ రావు, తిరుపతి రెడ్డి, కోచ్‌లు ఘట్టయ్య, ఎస్. నిరీక్షణ రెడ్డి, మేనేజర్లు శివకుమార్, జ్యోతిస్వర్ ఇతర ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రింద పేర్కొన్న బాల బాలికల జట్లు ఎంపికయ్యాయి. ఎంపికైన బాలురు (14) మంది వరుణ్ – సూర్యాపేట, రాఘవేంద్ర హైదరాబాద్, కిరణ్ – హైదరాబాద్, గౌతమ్ మహబూబ్‌నగర్, దివాకర్ – హైదరాబాద్, రాకేష్ – మేడ్చల్, సునీల్ మేడ్చల్, శేషు – ములుగు, శ్రీకాంత్ – నారాయణపేట్, మహ్మద్ ఆఫ్రోజ్ – హనుమకొండ, రమేష్ వికారాబాద్, విష్ణు వర్ధన్ – కరీంనగర్, పవిత్ – సంగారెడ్డి, కార్తిక్ – జనగాం ఎంపికయ్యారు. అలాగే ఎంపికైన బాలికలు (14) మంది నందిని – నాగర్ కర్నూల్, అఫా – నల్గొండ, హరిప్రియా – ఆదిలాబాద్, సింధు – జనగాం, సాయి అభిగ్న – నల్గొండ, బండాల హనీ – ఖమ్మం, మేఘనా – రంగారెడ్డి, స్నేహ ప్రియా – భద్రాద్రి కొత్తగూడెం, సాన్వి రెడ్డి – రంగారెడ్డి, అంజు శ్రీ – ఖమ్మం, సంజన శ్రీ – వరంగల్, గౌతమి – నిజామాబాద్, కీర్తన – కరీంనగర్, నిహారిక – భద్రాద్రి కొత్తగూడెం ఎంపికయ్యారు.

## ఐక్య దేశంగా నిలదొక్కుకోవడంలో పటేల్ పాత్ర అపారం : ఎంపి లక్ష్మణ్



కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్.కె.లక్ష్మణ్

**చార్మినార్, నవంబరు 26 ప్రభాతవార్త :** జాతీయ సమగ్రత, ఐక్యత, రాజ్యాంగ బద్ధత వంటి విలువలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్.కె.లక్ష్మణ్ అన్నారు. సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి జరుపుకుంటూ బుధవారం మేరా యువ భారత్ కేంద్ర హైదరాబాద్, జిల్లా యువజన అధికారి ఖుష్బూగుప్తా ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి నయాపూల్ ముస్లిం జంగ్ బ్రిడ్జి వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహం వరకు సర్దార్ 150 యూనిటి మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్.కె. లక్ష్మణ్ కార్యక్రమానికిముఖ్య అతిధిగా విచ్చేసి సర్దార్ వల్లభాయి పటేల్, భరత మాత చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ భారత దేశానికి అందించిన సేవలను కొనియాడారు. నిజాం ఆధీనంలో ఉన్న హైదరాబాద్‌ను 1948వ సంవత్సరం సెప్టెంబరు 17వ తేదీన భారత దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ అని తెలిపారు. దేశ స్వాతంత్ర్యానంతర కాలంలో భారత దేశ ఐక్య దేశంగా నిలదొక్కుకోవడంలో సర్దార్ వల్లపటేల్ భాయి పాత్ర అపారమైందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మ నిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేయించి తదుపరి వివిధ క్రీడారంగాలలో రాణించిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంవై భారత్ ఎపి, టిజి రాష్ట్ర సంచాలకులు అన్సు మన్, ప్రసాద్ దాస్, అదనపు కలెక్టర్ జి.ముకుందరెడ్డి, జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా, ప్రముఖులు, ఉద్యోగులు, విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి



రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో న్యాయవాదులు

**ముషీరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** భారతదేశ పౌరులందరికీ హక్కులను కల్పించిన రాజ్యాంగంను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని, ఆ గురుతర బాధ్యత న్యాయవాదులపై మరింత ఎక్కువగా ఉందని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ న్యాయవాదుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశమైన మన భారతదేశంలో రాజ్యాంగ బద్ధంగా పరిపాలన కొనసాగుతుందని, అటువంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు...



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వడ్డేపల్లి

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 26, ప్రభాతవార్త :** సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి స్వయంగా పాల్గొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు చేసి దేవుని ఆశీస్సులు అందుకున్నారు. సుబ్రహ్మణ్య షష్టి పర్వదినం భక్తులకు శౌర్యం, విజయం, ఆరోగ్యం ప్రసాదించే పవిత్రమైన రోజని భక్తులు భగవంతుని ఆశీర్వాదాలతో సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని స్వామివారినీ ప్రార్థించారు.

## ఆలయంలో ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవం



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భూపతిరెడ్డి

**నిజాంపేట్, నవంబర్ 26, ప్రభాతవార్త** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సా రెడ్డి భూపతి రెడ్డి పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, నర్సా రెడ్డి వీరారెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీచర్ల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలి



ఎంపి ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిఎస్‌యుటిఎఫ్ సభ్యులు

**నిజాంపేట్, నవంబర్ 26, ప్రభాతవార్త** ఎస్‌టిఎఫ్ఐ పిలుపులో భాగంగా బుధవారం ఉదయం టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి లోకసభ సభ్యులు ఈటెల రాజేందర్‌ని కలిసి పార్లమెంటులో చట్ట సవరణ ద్వారా సీనియర్ టీచర్లకు టిఈటి నుండి మినహాయింపు ఇచ్చి వారి ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పాతిక, ముప్పై సంవత్సరాల సర్వీసు చేశాక ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనటం అర్థరహితమని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మినహాయింపు కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి, టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షుడు చావ రవి, టిఎస్‌యుటిఎఫ్ కోశాధికారి టి లక్ష్మారెడ్డి, విఓటిటి ప్రధాన సంపాదకులు పి మాణిక్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జయసింహారెడ్డి, ఎం మదన్ రెడ్డి, జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, పురుషోత్తమ్, శ్రీనివాస్, కుమార్, స్వప్న, బంటు రాజు, హరేరామ్, సంతోష్, మల్లేశప్ప తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో జరిగిన మేక్ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సంస్కృతిక కార్యక్రమంలో కళాకారులు

## సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ : ఎమ్మెల్యే శ్రీగణేష్



అంబేడ్కర్ నగర్ పికెట్ చౌరస్తాలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, నవంబర్ 26 ప్రభాతవార్త:** దేశంలోని అన్నికులములకు సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని భావి భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్‌లో ఆమోదించిన రోజును పురస్కరించుకొని బుధవారం పికెట్ చౌరస్తాలోని అంబేద్కర్ నగర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహానికి పాలాభి షేకం చేసి దేశానికి ఆయన చేసిన సేవలు, రిజర్వేషన్లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, ముప్పిడి మధుకర్, శేఖర్ ముదిరాజ్, మారుతీ గౌడ్, దుద్దు సత్య నారాయణ, జె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**జనవాసాల మధ్య వైన్ షాప్‌లు వద్దని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**

7వ వార్డు తిరుమలగిరిలోని చిన్న కమేళా బస్తీలో విద్యాలయాలు, దేవాలయాలు, జనవాసాల మధ్య వైన్ షాప్‌లు, పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసేందుకు వైన్ షాప్ యజమానులు ప్రయత్నిస్తున్నారని, అటు వంటి షాప్‌కు అనుమతి ఇవ్వకూడదని చిన్న కమేళా ప్రాంత వాసులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు విజ్ఞప్తి చేశారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



మారేడ్‌పల్లి శ్రీసుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**అడ్డగుట్ట, నవంబర్ 26 ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీసుబ్రమణ్య స్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించిన షష్టి మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను వేద పండితుల చే ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు ఈఓ సుధాకర్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, మాజీ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, దర్మకర్తలు పి.నర్సింగ్ రావ్, బాల్‌రాజ్, పద్మజా, రాంమోహన్, పరమేశ్ పాల్గొన్నారు.

**షష్టి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి**

మారేడ్‌పల్లిలోని శ్రీసుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : మధు



మడ్‌పోర్ట్‌లో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న బిఎస్‌కె సంస్థ

**కంటోన్మెంట్, నవంబర్ 26 ప్రభాతవార్త:** పేదలకు ఆధుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని 3వ వార్డుకు చెందిన నాయకుడు కొమ్ముల మధు తెలిపారు. బోస్కో సేవా కేంద్రం సంస్థ ఫాదర్ శరత్ కుమార్, దళిత క్రిస్టియన్ వాచ్, ప్రధాన కార్యదర్శి దేవరపల్లి మంజుల సహకారంతో బుధవారం 3వ వార్డు మట్‌పోర్ట్‌లోని అంబేద్కర్ నగర్, గాంధీ నగర్, శ్రీరామ్ నగర్ బస్తీల్లోని 611 మంది నిరుపేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని మధు అభినందించారు.

**29న నోటరీ అడ్వకేట్ల రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలి**

**సికింద్రాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త:** తెలంగాణ అడ్వకేట్ నోటరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్ల సమస్యలపై రాష్ట్రస్థాయి నోటరీ అడ్వకేట్ల సదస్సు నిర్వహిస్తున్నామని తానా అధ్యక్షుడు గంజి యాదగిరి అన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని సివిల్ కోర్టు వద్ద మీడియాతో సంఘం గౌరవ అధ్యక్షుడు గోలి దేవేందర్ బాబు, కార్యదర్శి మాయబ్రహ్మ నర్సింహ, కే. నర్సింహా రావు, కోశాధికారి ఏబీ. నర్సింహారావులు మాట్లాడారు. ఈ నెల 29న శనివారం సికింద్రాబాద్ భోలక్ పూర్ లోని ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 10 గంటల నుండి జరిగే సదస్సులో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ అండ్ కమిషనర్ హాజరవుతున్నారని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్లు అందరూ ఈ సదస్సుకు హాజరు అయి విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైభవంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ద్వజారోహన క్రతువును నిర్వహిస్తున్న పండితులు

**అల్వాల్, నవంబరు 26 ప్రభాతవార్త:** దేవుని అల్వాల్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలులో బాగంగా బుధవారం ద్వజారోహణ కార్యక్రమాన్ని పండితులు నిర్వహించారు. ఈ నెల 25 మంగళవారం నుంచి ప్రారంభమైన ఉత్సవాలు పది రోజులు పాటు సాగనున్నాయి. ఈ కార్యక్రమంలలో ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజగోపాల్ సైయించార్, ఆలయ ఈఓ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవాడలలో విద్యాభివృద్ధికి కృషి: కూన శ్రీశైలంగౌడ్

**కుత్బుల్లాపూర్, నవంబరు 26 ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గత నాలుగు దశాబ్దాలుగా కార్మికుల పిల్లలకు విద్యాభివృద్ధికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న నవజ్యోతి హైస్కూల్ మరింత ముందుకురావాలని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ విజ్ఞప్తిచేశారు. గత నాలుగు దశాబ్దాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ కార్మికవాడలలోని విద్యార్థులను విదేశాలలో చదివేలా తీర్చిదిద్దిన నవజ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డిఇందిరారెడ్డి, కరస్పాండెంట్ వ్యవస్థాపకులు రవిందర్‌రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిపెద్ది, ప్రిన్సిపల్ రూపాంజలి బొమ్మిరెడ్డి, అకాడమిక్ ఇంచార్జి రామిరెడ్డిలను ఆయన అభినందించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోనే అత్యంత ప్రాచూర్యం పొందిన పాఠశాలగా గుర్తింపు పొందటంతోపాటు విద్యార్థుల్లో దేశభక్తి, నైపుణ్యత, గుర్తింపు , శ్రమించే తత్వం నూరిపోసిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా లక్ష సభ్యత్వ నమోదుకు శ్రీకారం



పార్టీలో చేరిన పిబిఆర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న శివనాగేశ్వర్, రవికుమార్, రత్నప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) లక్ష సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టినట్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు తెలిపారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నాగేశ్వరరావ మాట్లాడుతూ ఆర్‌పిఐపార్టీ బలోపేతానికి అందరూ కృషిచేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు బరిలో నిలబడాలని అదే విధంగా, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం సహకారంతో మరిన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పిబిఆర్ గౌడ్‌ను సన్మానించారు. ఈసమావేశంలో నేతలు రవికుమార్, రత్నప్రసాద్, గోరఖ్ సింగ్, స్నేహలత, పద్మ రోజారాణి, ఆర్పిఐ మీడియా కోఆర్డినేటర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ పద్మానగర్‌లో అయ్యప్ప పడిపూజ



పద్మానగర్‌ఫేజ్2లో దేవరకొండ శ్రీనివాస్ గురుస్వామి 18వ పడిపూజలో ఆరుణ్‌గురుస్వామి, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, దూదిమెట్ల సోమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్, నవంబరు 26 ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో భారీభక్త సమూహాం మధ్య ఆరుణ్‌గురుస్వామి నాయకత్వంలో మహాపడిపూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రసమితి డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ నాయకత్వంలో నిర్వహించిన ఈ పూజలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ పడిపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా కె.పి.వివేకానంద్ మాట్లా డుతూ అయ్యప్పమహాపడిపూజ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ 18వ పడిపూజ మహోత్సవానికి హాజరైన ఆరుణ్‌గురు స్వామి, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, యువజన విభాగం అధ్య క్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్‌లతోపాటు పాల్గొన్న ప్రతిభక్తునికి కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో ప్రతియేడూ పెద్దఎత్తున నిర్వహించి తనభక్తిని చాటుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సత్యనారాయణయాదవ్, రమణారెడ్డి, రాజు యాదవ్, రమ్మీగౌడ్‌లతోపాటు అయ్యప్ప భక్తులు భారీసంఖ్యలో పాల్గొని అయ్యప్పకీర్తనలతో భక్తిపారవశ్యంలో తేలియాడారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION HYDERABAD (SOUTH).**
**ABR/CF. No. HS147 OF 2025**

Between: -
**M/s. Suman Chit Fund Pvt. Ltd.** ...Disputant
AND
**SANKAR KUMAR T & Others** ...Opponents

1. **SANKAR KUMAR T,** S/O SUBRAHMANYAM.T, A/A 48 YEARS, TECHNICIAN- II, SOUTH CENTRAL RAILWAY, CARRIAGE WORKSHOP, DEPT MECHANICAL, LALLAGUDA, SECUNDERABAD-500017. ...Opponent No.1
2. **MANIVANNAN** S/O RAMA LINGAM.S (LATE), A/A 58 YEARS, SR.TECHNICIAN, SOUTH CENTRAL RAILWAY, DEPT MECHANICAL, CARRIAGE WORKSHOP, LALLAGUDA, SECUNDERABAD-500017. ...Opponent No.2
3. **GANESH K** S/O POCHAIAH.K, A/A 39 YEARS, TECHNICIAN - II, SOUTH CENTRAL RAILWAY, DEPT MECHANICAL , CARRIAGE WORKSHOP, LALLAGUDA, SECUNDERABAD-500017. ...Opponent No.3
4. **SHIVA KUMAR G** S/O LAXMI NARAYANA.G (LATE) A/A 44 YEARS, TECHNICIAN - I, SOUTH CENTRAL RAILWAY, DEPT MECHANICAL , CARRIAGE WORKSHOP, LALLAGUDA, SECUNDERABAD-500017. ...Opponent No.4

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs. 717603.00** (Rupees Seven Lakh Seventeen Thousand Six Hundred Three Rupees zero Paise Only) and the same is posted **23-12-2025** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At **3:00 P.M** if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)

**Foreman / Branch Manager**
**M/s. Suman Chit Fund (P) Ltd**
Ameerpet Branch,
Ameerpet, Hyderabad.

**PUBLIC NOTICE**

Under the instructions of my client **Smt. BODDUPALLI PADMAJA** W/o T. Padmashekhar Rao Resident of Flat No. 9507, Vasavi Sri Nilayam, RTC Colony, (Jahangir Colony), Chinthalkunta, L.B.Nagar, Hyderabad-500074, do hereby notify the general public that my client lost Original Sale Deed No. 295 dated 19-01-2006 pertaining to Flat No. 102, First Floor, PRASHANTI APARTMENTS with Municipal No. 11-11-24/1, situated at Indira Nagar Colony, Saroor Nagar Village & Mandal, Ranga Reddy District, Telangana, registered before SRO Saroornagar, Hyderabad executed by Sri V. Lakshman Rao, Managing Partner M/s PRASHANTI CONSTRUCTION in favour of my Client. It is hereby notified that if the original Document is found, the same may kindly be handed over to the undersigned or to my client, further, the finder should not deal the said lost document in any manner, Any unauthorized dealing with the said document after this notice will be at the individual's own risk and legal consequences.

**Sd/- A. SUDHAKAR**
**(Advocate)**
H.No.16-2-752/115/A,
Sai Ram Colony, Saidabad,
Hyderabad-500059.
**Mobile: 9949571649**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I , III FLOOR, TRIVENI COMPLEX AT HYDERABAD**

**I.A.NO.2377 OF 2025**
**IN**
**S.A.NO.178 OF 2023**

**BETWEEN**
**V.Shyamala** ...Petitioner/Applicant
**AND**
**PNB Housing Finance Limited**
**Rep.by its Authorized officer**
**And others** ...Respondents/Respondents

**To**
**Respondent No.3:**
**Munagala Koteshwara Rao**
**S/o M.Venkateshwarlu**
**Near Substation, 6-94/35,**
**HUDA Colony Chandanagar,**
**Hyderabad-500 050.**

Whereas, the applicant filed the above SA under Sec.17of SARFAESI Act for various reliefs made there under. You are proposed to be impleaded in the above IA as Respondent No.3, the case is posted to 4-12-2025 for your appearance. You shall be present on 4-12-2025 at 10.30 AM before the Hon'ble Tribunal either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

**(By Order of The Hon'ble Tribunal)**
**G.DINESH KUMAR**
**ADVOCATE**
**Flat No.g-3, Megasri Classic Apts**
**Dwarakapuri Colony**
**Panjagutta, Hyderabad-82**

**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**

**G.W.O.P. No. 37 of 2025**

**BETWEEN:-**
**Smt. Neha Sagar & another** ....Petitioners
**AND**
**All Concerned** ....Respondent
**To**
**ALL CONCERNED**

Please take notice that the Petitioners herein has filed a petition under Section 8(2) Of Hindu Minority And Guardianship Act, seeking permission to sell the share of Minor girl child Miss Nirvi Sagar i.e., schedule property along with other reliefs and the same is posted to 29-12-2025 for your appearance. ALL CONCERNED is hereby directed to appear in person or through your Advocate at 10.30 am, on 29-12-2025 before the Hon'ble Chief Judge Court, City Civil Court, Hyderabad, failing which the case will be decided in your absence.

**By the order of the Court**
**P.V. Janani & Associates**
**Advocates & Legal Consultants**
**Flat No.402, Kaizen Imperial Heights, Umanagar, Begumpet, Hyderabad - 500 016.**

### జలమండలి ఎండిని కలిసిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి నవంబరు26,ప్రభాతవార్త :** జలమండలి ఎండి అశోక్ రెడ్డిని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ మర్యాదపూర్వకంగా కలసి యుజిడి పనులకు నిధులు మంజూరు చేయాలని మంజీర వాటర్ ఈస్ట్ ఆనంద్ డివిజన్ మరియు మచ్చ బొల్లారం ఏరియాలలో కొన్ని కాలనీలలో మరియు స్లమ్ ఏరియాలలో పేజర్ రావడం లేదని వాటర్ పేజర్ పెంచాలని కోరారు.

## ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ పద్ధతులు శస్త్ర చికిత్సల అవసరాన్ని తగ్గిస్తాయి



ఎమ్మెల్యే బలాల, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలను సన్మానిస్తున్న డాక్టర్ శ్రీదేవి తదితరులు

**మలక్ పేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ పద్ధతులు శస్త్ర చికిత్సల అవసరాన్ని తగ్గిస్తాయని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ముసారాంబాగ్ లో డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపి ఫిజియో, రిహాబ్ క్లినిక్ లో నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలి, ఆఫీస్ పనులు కారణంగా ఒత్తిడి, ట్రాఫిక్ వల్ల కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మోకాళ్ళ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు శాస్త్రీయ పద్ధతిలో చికిత్సలు, ఆధునిక థెరపిలు అందించడానికి ఫిజియోథెరపీ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ పద్ధతులపై అవగాహన పెంపొందించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ శరీరానికి తగిలిన గాయాలు, స్ట్రోక్ రిహాబిలిటేషన్ నయం చేయడంలో ఫిజియోథెరపీ ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, టీపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



దిల్ షుక్ నగర్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేస్తున్న చైర్మన్ దీపక్ జాన్, రెవరెండ్ ప్రవీణ్ కుమార్, నాయకులు అబ్రహం తదితరులు

**మలక్ పేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పేర్కొన్నారు. మలక్ పేట నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవ వేడుకలు, క్రిస్మస్ సెలెబ్రేషన్స్ ను దిల్ షుక్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దీపక్ జాన్ హాజరై రెవరాండ్ ప్రవీణ కుమార్ తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ధర్మ మార్గాన్ని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రిస్టియన్ నాయకులు డాక్టర్ ఆడమ్స్ రాజు, యాదగిరి, జెరెసలేం మత్తయ్య, గొనె ఫిలిప్పీ, బక్క ఎలియా, సుదర్శన్ పాల్. సొలొమోను రాజ్, శామ్యూల్.పాస్టర్స్ బోడ సొలోమన్ , శాంత్ కుమార్, కే. యిర్మీయ, జై. క్రిస్టోఫర్, ఏసురత్నం, కీర్తి ప్రకాష్. అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరోళ్ల మాణిక్యం అబ్రహం, సెక్రటరీ శ్రీమతి అనిత షీబా రాణి, కోశాధికారి శ్రీధర్ రాజ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ క్రైమ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

**- ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి**



విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

**మలక్ పేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** సైబర్ క్రైమ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి పేర్కొన్నారు. మలక్ పేట నల్గొండ చౌరస్తాలోని శ్రీవాణి మహిళా కళాశాలలో చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ గురించి కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇబ్బందులు, సమస్యలు తలెత్తుతే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

**: కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి**



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ హౌజింగ్ బోర్డు కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో దీర్ఘకాల సమస్యల పరిష్కారం

### సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి స్పష్టీకరణ



అల్మాస్‌గూడలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మీటర్ డయా గల భారీ పైప్‌లైన్లను ఏర్పాటు చేయిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ పరిధిలో దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో తీరుతున్నాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, 24వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి అన్నారు. డివిజన్ కిందకు వచ్చే అల్మాస్‌గూడ రాజీవ్ గృహకల్ప పార్కు పక్కన అంబేద్కర్ కూడలి వద్ద గత ఆరు సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా చిన్నపాటి వర్షానికే కాకుండా తరచుగా డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగి ప్రవహిస్తూ వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలుగు జేస్తున్న సమస్య ఎట్టకేలకు పరిష్కారం అయ్యింది. ఇందులో భాగంగా వైఎస్ఆర్ పార్కు వద్ద నుండి సమీప కోమటికుంట చెరువు వరకు డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేందుకు గాను దాదాపు మీటర్ డయా సైజు గల డ్రైనేజీ పైపులు ఏర్పాటు చేసే పనులు ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం మల్లారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో కలిసి పైప్‌లైన్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఆరు సంవత్సరాల కాలంగా ఈ ప్రధాన రహదారిలో మురికి నీటి సమస్యల వల్ల 24వ డివిజన్ కిందకు వచ్చే పలు కాలనీల ప్రజలతతో పాటు రాజీవ్ గృహకల్ప వాసులు, అల్మాస్‌గూడ-గుర్రంగూడ దారిలో ప్రయాణించే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతుండేవారని తెలిపారు. అయితే గత ప్రభుత్వ పాలనలో ఈ సమస్యను ఎవరూ పట్టించుకోలేదనీ ఎన్నో సార్లు తాను మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇటీవల ఈ దీర్ఘకాల డ్రైనేజీ సమస్య విషయమై మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్‌ను స్వయంగా కలిసి వివరించడంతో స్పందించిన ఆయన మున్సిపల్ కమీషనర్ సరస్వతికి ఫోన్ చేసి సమస్యను ఎట్టి పరిస్థితులోనైనా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. దీంతో కార్పొరేషన్ నుండి రూ.25 లక్షల సాధారణ నిధులతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభమయ్యాయని మల్లారెడ్డి వివరించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతున్నదనీ ఈ మేరకు స్థానిక ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన కెఎల్ఆర్‌కు స్థానిక ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కమీషనర్ సరస్వతికి, డిఇఇ వెంకన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిండు శ్రీనివాస్‌గౌడ్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, నవారు రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, రామిడి మల్లారెడ్డిలతో పాటు వంశీ, చంద్రం, శంకర్, అశోక్, వీరేష్, యాదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్

**ఎల్.బి. నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ పరిధిలో రూ. 1.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, కాలనీలకు సౌకర్యాల కల్పనలో భాగంగా ఈ పనులు చేపడుతున్నామన్నారు. జైపూరి కాలనీ పార్క్ ఆధునీకరణ కోసం రూ.19.5 లక్షలు, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, పెయింటింగ్, ఆర్చి నిర్మాణ పనులు కాలనీ ప్రజలకు ఆరోగ్యవంతమైన పర్యావరణం కల్పించడమే లక్ష్యం అని వారన్నారు. జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్ రూ. 29.5 లక్షలు, చాణక్యపురి కాలనీ పెద్ద పార్క్ కు రూ.21.5 లక్షలు, చాణక్యపురి చిల్డ్రన్ పార్క్ కు. రూ.17 లక్షలు, సౌత్ ఎండ్ పార్క్ చిల్డ్రన్ పార్క్ కు రూ.16 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాలనీకి అవసరమైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు కోరిన ప్రతీ అంశంపై త్వరిత గతిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అభివృద్ధి పనులు డివిజన్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూరి కాలనీఅధ్యక్షులు శంకర్,సబ్యులు సంతోష్, శివ, వేణు, రాహుల్, వెంకట్ రెడ్డి, రాజు యాదవ్, చాణక్యపురి కాలనీఅధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డిసబ్యులు శ్రీధర్ బాబు, ఓం ప్రకాష్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి,సౌత్ ఎండ్ పార్క్ కాలనీఅధ్యక్షులు రమేష్ సబ్యులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, బీజేపీ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్,వినోద్ రెడ్డి నూకల పద్మారెడ్డి, జక్క గీతా రెడ్డి, మునిందర్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూభరత్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : రజితరెడ్డి



ఉప్పల్ డివిజన్ న్యూ భరత్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 26 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ న్యూ భరత్‌నగర్ కాలనీ అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ డిఇ వెన్నెలగౌడ్, ఎఇ రాజ్‌కుమార్, పలువురు కాలనీ సంఘం నేతలతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలనీలో రూ.19లక్షల వ్యయంతో త్వరలోనే డ్రైనేజీ పనులు చేపడుతామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ వెన్నెల గౌడ్, ఎఇ రాజ్ కుమార్, శానిటేషన్ డిఈ సాయి తరుణ్, న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు కడిగె శేఖర్, ఉపాధ్యక్షులు మెట్టు కనకారెడ్డి, సల్లా ప్రభాకర్‌రెడ్డి, వేముల దుర్గారెడ్డి,సంయుక్త కార్యదర్శి డి. నరసింహులు, రవి ముదిరాజ్,హరి శంకర్ ,సుందర్ రావు, సోమచారి,విగ్రహాల శ్రీకాంతచారి ,ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్, పంగ నరసింహారెడ్డి అన్నపురెడ్డి వెంకటరెడ్డి, వెంకటయ్య ,సురేష్ గౌడ్, నరసింహాచారి, సుందర్ రావు గౌరిశెట్టి చంద్రశేఖర్, కైలా కృష్ణారెడ్డి సల్ల ప్రతాప్‌రెడ్డి,పూస నరసింహులు పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

### చిన్నచెరువులో గుర్రపు డెక్క తొలగింపు



రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, నవంబరు 26 ప్రభాతవార్త :** రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క సమస్యపై పాలక మండలి సమావేశంలో లేవనెత్తిన స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వినతి మేరకు బుధవారం అధికారులు చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టారు.ఈ మేరకు బుధవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, ఎంటమాలజీ అధికారి మాధవరెడ్డి, నరేష్‌రెడ్డి, పాగింగ్ ఇంచార్జీ మహేందర్ తదితరులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్న చెరువులో గుర్రపు డెక్క కారణంగా చెరువు పూర్తిగా కలుషితం అయ్యిందని, దీంతో స్పందించి అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులు పూర్తి చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ముత్తినేని జగదీష్, బండారు వెంకటరావు, వెంపటి శ్రీనివాస్, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా సుబ్రమణ్య షష్టి



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**సైదాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** సుబ్రమణ్య షష్టి సందర్భంగా చారిత్రక కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ఆవరణలోని సుబ్రమణ్య స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి లావణ్య, పాలక మండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి జాక్ రాష్ట్ర కో చైర్మన్‌గా దీటి మల్లయ్య నియామకం



రామంతాపూర్ బిసి జాక్ కో చైర్మన్‌గా నియమితులైన దీటి మల్లయ్యను సత్కరిస్తున్న టి.రాజేష్ ఖన్నా తదితరులు

**రామంతాపూర్, నవంబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణ బిసి జాక్ రాష్ట్ర కో చైర్మన్ గా నియమితులైన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గంగపుత్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దీటి మల్లయ్యను బుధవారం గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణ వ్యాప్తంగా గంగపుత్రుల తో పాటు అన్ని బిసి కుల సంఘాలను సమన్వయం చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. బిసి జాక్ రాష్ట్ర కో చైర్మన్ గా దీటి మల్లయ్యకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర బిసి జాక్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



తుక్కుగూడలోని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యనిర్వాహక సమావేశానికి హాజరైన రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకల్ల నాగేందర్‌రెడ్డి తదితరులు

### దివ్యాంగ బాలల ప్రతిభకు వేదికగా జిల్లా క్రీడలు

**: హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ ఉమర్ ఖాన్**



**నేరేడ్ మెట్, నవంబర్ 26,ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆర్‌కేపురంలోని విఆర్ అంబేద్కర్ ఫుట్‌బాల్ మైదానంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ప్రారంభించారు. బుధవారం ఉదయం 10 గంటలకు బెలూన్లు వదిలి ప్రారంభించిన ఈ పోటీలకు జిల్లాలోని 15 ప్రత్యేక పాఠశాలల విద్యార్థులతో పాటు అనేక దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. సాయంత్రం ఐదు గంటల వరకు విభిన్న క్రీడా విభాగాల్లో పోటీలు సాగాయి.డీడబ్ల్యూ ఓ శారద మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేసి పంపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని, వారిని"వికలాంగుల్లుగా కాకుండా"డిఫరెంట్లీ ఏబుల్డ్‌గా చూడాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. ప్రత్యేక పాఠశాలలు నిర్వహిస్తున్న సంస్థలకు, సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రీడల్లో దాదాపు 700 మంది విద్యార్థులు, 100 మంది సంఘ ప్రతినిధులు పాల్గొన్నారని నిర్వాహక అధ్యక్షుడు ఉమర్‌ఖాన్ చెప్పారు. కార్యక్రమానికి అతిథులుగా మధుసూదన్ రెడ్డి, పాపారావు, శ్యాంసుందర్, సీడీపీవో స్వాతి, రేణుక, గుత్తికొండ కిరణ్, వెంకట్, ఎన్పీఆర్డి వినయ్, టైగర్ నరసింహ, చంద్రమోహన్, నాగరాజు గౌడ్ తదితరులు హాజరయ్యారు. డీడబ్ల్యూ సిబ్బంది, హెలెన్ కెల్లర్స్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నేరేడ్‌మెట్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**నేరేడ్‌మెట్ నవంబర్ 26,ప్రభాతవార్త :** రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమాజం అంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఎస్ సి ఆర్ ఎఫ్ సొసైటీ అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బుధవారంభారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని నేరేడ్మెట్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఎస్.సి.ఆర్.ఎఫ్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాస్, ఈ. గణేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి



**మల్కాజిగిరి నవంబరు26,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పిలుపునిచ్చారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మల్లికార్జున నగర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు, సిద్ధిరాములు, నరహరి రా వు, కాలనీవాసులు అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### వైదేహినగర్ నార్త్ కాలనీ అభివృద్ధికి కృషి

**: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**





ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి పూలబొకే అందజేస్తున్న రాంబాబు తదితరులు.

**వనస్థలిపురం. నవంబర్.26.ప్రభాతవార్త** బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి.నెం.981/2022) అధ్యక్ష, కార్యదర్శులుగా పోగుల రాంబాబు మరియు రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గారిని కాలనీ సభ్యుల సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంలో కాలనీ సమస్యల గురించి వారితో చర్చించడం వారు స్పందించి సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్, విద్యాసాగర్, నూరుద్దీన్, వెంకట్ రెడ్డి, కోటేశ్వరయ్య, చక్రధర్, వెంకటేష్ గౌడ్, మూర్తి, శ్రీనివాసులు మరియు కాలనీ సభ్యులు శేషారెడ్డి, అనిల్ కుమార్, రాజన్, వినోద్ రామ్మూర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### యువ నాయకులు ప్రవీణ్‌రెడ్డిని ప్రశంసించిన స్పీకర్



స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి బుధవారం ఎల్బినగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గతంలో ప్రవీణ్ రెడ్డి చేసిన ధర్నాలు, ర్యాలీలు, పోరాటాలను స్పీకర్ గుర్తు చేస్తూ ప్రశంసించారు. ఎల్లవేళలా ప్రజల కోసం పనిచేయాలని ప్రవీణ్‌రెడ్డికి స్పీకర్ సూచించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ నాయకుల ప్రోత్సాహం ఇలాగే ఉంటే తన లాంటి కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని అన్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్తామని అన్నారు.

### అవసరమైన చోట నూతన రోడ్ల నిర్మాణం : కార్పొరేటర్



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్‌లో రూ.32.10 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నిర్ధేశిత నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, కాలనీవాసులు గోపాల్‌రెడ్డి, లక్ష్మి, శ్రీనివాస్, జగలాల్‌రెడ్డి, ధర్మారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భానునగర్‌లో..**

భానునగర్‌లో రూ.10.36 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి, జగత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గడ్డం ఎన్‌క్లేవ్, అరవింద కాలనీల్లో సమస్యల పరిశీలన



కాలనీల్లో అంతర్గత రోడ్ల సమస్యలను పరిశీలిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 6, 26వ డివిజన్ల కిందకు వచ్చే గుర్రంగూడకు సంబంధించిన గడ్డం ఎన్‌క్లేవ్ ఫేస్ 1, 2, 3, అరవింద్ కాలనీలలో బుధవారం మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఎఐసిసి తరుణ్ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులతో కలిసి ఆయన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ సరస్వతి, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరింపజేస్తామని స్థానికులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంఘాల నాయకులు అనిల్‌రెడ్డి, రవి, సుబ్బయ్య, చందు, రాకేష్‌రెడ్డి, నర్సింహ గౌడ్, నాగిరెడ్డి, లచ్చిరెడ్డి, లింగారెడ్డి, యాదయ్య, శ్రీధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### శివసాయినగర్‌లో సుబ్రమణ్య షష్ఠి ప్రత్యేక పూజలు



సుబ్రమణ్యేశ్వర స్వామి పూజలు చేస్తున్న వెంకట కృష్ణారావు దంపతులు,భక్తులు

**సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో బుధవారం సుబ్రమణ్య షష్ఠి సందర్భంగా వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, మహిళలచే ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ గణపతిరావు, వెంకటేష్ శర్మలు స్వామివారికి అర్చనలు చేయించారు. అనంతరం నాగదేవతలకు పాలు, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సేవకులు లక్ష్మి, జ్యోతి, విజయ, సుశీల, మీనాక్షి, నాగశ్రీ, లీలావతి, ఉష, పద్మ, సత్యలత, అనిత, నర్సింహమూర్తి, సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణారావు, వెంకట రమణ, అన్నాజీరావు, బాపిరాజు, గంగా రామకృష్ణ, పప్పు శ్యామ్, శ్రీధర్, శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ



అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న చిలుక ఉపేందర్ రెడ్డి

**ఎల్.బి. నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో లో శ్రీఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ రాజునాయక్ నివాసంలో బుధవారం నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడి పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొనే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందు, ప్రేమ్ నాయక్, భాస్కర్ నాయక్, సిరిసి, వెంకటేష్ గౌడ్, రవి నాయక్, నాన్ నాయక్, పాండు, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### చిలుకానగర్ మసీదు అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే



చిలుకానగర్ మసీదు సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి విన్నవిస్తున్న బన్నాల ప్రవీణ్, ముస్లిం మైనార్టీ నేతలు

**ఉప్పల్,నవంబరు 26 ప్రభాతవార్త :** చిలుకానగర్ పెద్ద మసీదు పునర్నిర్మాణం చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు మసీదు కమిటి నేతలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ పెద్ద మసీదు ఎంతో ప్రసిద్ధి చెందినదని, తిరిగి పునర్నిర్మాణంలో తన వంతు సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. ముస్లిం, మైనార్టీలకు తన వంతు చేయూత అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఏదుల కొండల రెడ్డి, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, కొక్కొండ జగన్, సుందర్, మసీదు కమిటి నేతలు అబ్బు బాయ్, అనీఫ్, షఫీ, గౌస్, బాబా , మహమ్మద్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.